
# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**తొగుట, మార్చి 1, ప్రభాతవార్త:**
అప్పుల బాధ తట్టుకోలేక మనస్థాపానికి గురై మండల కేంద్రంలోని తొగుటలో చింత కుమార్(39) అనే రైతు ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గతం లో వేసిన పంటలో దిగుబడి రాకపోవడంతో నష్టం వాటిల్లడంతో జీవనోపాధి కోసం వరి కోత మిషన్, డిసిఎం అప్పుచేసి కొనుగోలు చేయగా వాటిలో కూడా లాభాలు రాకపోవడంతో సుమారు రూ.30 లక్షల అప్పుకావడంతో వాటిని తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహ త్య చేసుకున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూమార్తె ఉన్నట్లు తెలిపారు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# పిల్లలకు పోలియో వేయించాలి

## -మీర్జాపూర్ మెడికల్ ఆఫీసర్ టి నిఖిత

**హుస్నాబాద్, మే1, ప్రభాతవార్త**
జీరో వయస్సు నుండి 5సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని మీర్జాపూర్ మెడికల్ ఆఫీసర్ టి నిఖిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఈనెల 3వ తేదీ ఆదివారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఆదేవాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌లు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బందితో పాటు అంగన్‌వాడి టీచర్లు పాల్గొంటున్నట్లు సూచించారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకుని పిల్లలకు పోలియో వ్యాది సోకకుండా వారిని కాపాడుకోవాలన్నారు.

## తొలగించిన స్టాఫ్ నర్సులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

### -సిఐటియు నాయకులు రవికుమార్



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న స్టాఫ్ నర్సులు

**సిద్దిపేట రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:**
సిద్దిపేట ప్రభుత్వ జనరల్ అసుపత్రిలో తొలగించిన వంద మంది స్టాఫ్ నర్సులను ఎన్‌హెచ్‌ఎంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట స్టాఫ్ నర్సులతో కలిసి అందోళన చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19న విధుల్లోంచి తొలగించిన వంద మంది స్టాఫ్ నర్సులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పలుమార్లు అందోళనలు చేయడంతో పాటు ఉన్నతాధికారులను కలిసిన ఫలితం మాత్రం దక్కడం లేదన్నారు. రాష్ట్ర అరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాను కలిసి విన్నవించడంతో స్టాఫ్ నర్సులను ఎన్‌హెచ్‌ఎంలో విధుల్లోకి తీసుకోవాలని అదేశించిన లాభం లేదన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు వైద్య సేవలు అందించిన స్టాఫ్ నర్సులను తొలగించడం సరికాదన్నారు. తొలగించిన స్టాఫ్ నర్సులను ఎన్‌హెచ్‌ఎంలో విధుల్లోకి తీసుకొని న్యాయం చేసి రోడ్డుపై పడకుండ చూడాలన్నారు. తొలగించిన స్టాఫ్ నర్సులను విధుల్లోకి తీసుకోవడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన అందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో తాడికొండ రవి, స్టాఫ్ నర్సులు సంపత్, తార, గీత, బాల్‌లక్ష్మీ, అనిత, సౌ ందర్య, అరుణ, లావణ్య, రాజ్‌కుమార్, బాలు తదితరులు ఉన్నారు.

# రామాయంపేట మెప్మా మహిళాసంఘంలో బయటపడ్డ అవినీతి బాగోతం

## -మరణించిన వారిపేరునా రుణాలు -తీసుకోని రుణాలకు బ్యాంకు నోటీసులు
## -నోటీసులతో బాధితుల ఆందోళన -మెప్మా రిసోర్స్‌పర్సన్‌పై జిల్లా పీడీకి ఫిర్యాదు



మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న బ్యాంకు నోటీసుల అందుకున్న మహిళలు

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 1, ప్రభాతవార్త :**
రామాయంపేట పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో ఒక మహిళాసంఘంలో పెద్దఎత్తున అవినీతి బాగోతం బయటపడింది. తీసుకోని రుణాలకు రికవరీకోసం బ్యాంకునుండి నోటీసులు జారీకావడంతో మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే...రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు దళితవాడలో సాయిరాం ఏఎల్ఎఫ్ లో విజయలక్ష్మి ఎస్‌హెచ్‌జీ పేరున గ్రూపును 13 మంది సభ్యులతో మహిళలు కొనసాగిస్తున్నారు. గతంలో బ్యాంక్‌నుంచి తీసుకున్న రుణాలకు సంబంధించిన డబ్బులు చెల్లించారు. మళ్లీ కొత్తగా రుణం తీసుకోవడానికి వారు ప్రయత్నిస్తున్న క్రమంలో గ్రూపులోని 11 మంది సభ్యులకు బ్యాంకునుండి నోటీసులు అందాయి. గత ఏడాది జూలై మాసంలో తీసుకున్న 10 లక్షల రుణానికి సంబందించి డబ్బులు 15 రోజుల్లోపు చెల్లించాలని, లేని పక్షంలో చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని బ్యాంక్ అధికారులు ఆనోటీసులో హెచ్చరించారు. కాగా తాము రుణం తీసుకోకపోయినా నోటీసులు రావడంతో ఆందోళన చెందిన మహిళాసభ్యులు మెప్మా రిసోర్స్ పర్సన్ ఇంటికివెళ్లి ఆమెతో వాదనకు దిగారు. అంతటితో ఆగకుండా అందరూ కలిసి సంబంధిత బ్యాంకుకు వెళ్లి మేనేజర్‌కు నోటీసుల విషయం తెలిపారు. కాగా తాము సంఘం సమావేశంలో రుణం కోసం ఎలాంటి తీర్మాణం చేయలేదని, బ్యాంకులోని రుణానికి సంబంధించిన ఎలాంటి డాక్కుమెంట్లపై సంతకాలు కూడా పెట్టలేదని, ఫోర్జరీ సంతకాలతో మాపేరున రుణం పొందారని సభ్యులు ఆరోపించారు. అంతేకాకుండా రుణం పొందిన ఈ గ్రూపులో కుందెన ఎల్లవ్వ అనే సభ్యురాలు 2020 లోనే మృతిచెందగా, బ్యాంకు రిజిస్టర్‌లో ఆమె ఫోటోతోపాటు సంతకం కూడా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎప్పుడో మరణించిన తన తల్లి సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఆమె కుమారుడు ఆరోపించారు. జిల్లా మెప్మా పీడీ ఇందిర స్థానిక మున్సిపల్ కార్యాలయానికి రాగా, గ్రూపు సభ్యులు అక్కడికి వెళ్లి ఆమెను కలిసి బ్యాంకు రుణం, ఫోర్జరీ సంతకాలు తదితర విషయాలను ఆమె దృష్టికి తెచ్చారు. అంతే కాకుండా సదరు రిసోర్స్‌పర్సన్ ఈ ఒక్క విజయలక్ష్మి ఎస్‌హెచ్‌జీలో తీసుకున్న 10లక్షల రుణమే కాకుండా సాయిరాం ఏఎల్ఎఫ్‌లో ఉన్నటువంటి చాలా వరకు గ్రూపులలో గ్రూపు సభ్యులకు తెలియకుండా దాదాపుగా 36 లక్షల రూపాయల వరకు రుణాలు పొందినట్లు ఆరోపించారు. కావున ఈవిషయంలో స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వినతిపత్రాన్ని అందించారు.



మెప్మా రిసోర్స్‌పర్సన్‌తో వాదనకు దిగుతున్న మహిళాసంఘం సభ్యులు

### అవినీతికి పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటాం

**మెదక్ జిల్లా మెప్మా పీడీ ఇందిర..**
మహిళా సంఘాలకు చెందిన సభ్యులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన పీడీ శనివారం నాడు దళితవాడలో సాయిరాం ఏఎల్ఎఫ్‌కు తాను స్వయంగా వస్తానని, అక్కడ వివో సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, పూర్తి విచారణ జరుపుతామని, అందరి సమక్షంలో అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకుంటానని మెప్మా పీడీ ఇందిరా గ్రూపు సభ్యులకు హామీ ఇచ్చారు.

# అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణం

## -పట్టించుకోని అధికారులు
## -మాముళ్లే కారణమంటు గ్రామస్తుల ఆరోపణ

**కొండపాక, మార్చి 1, ప్రభాతవార్త :** ప్రభుత్వనికి టోకర ప్రైవేట్ వ్యక్తలకు జాతర అన్న చందంగా మారిపోయింది అనుమతిలేని బిల్డింగ్‌ల నిర్మాణం సంగతి. డిటిసిపి అనుమతులు లేకున్న అంతస్తుల మిద అంతస్తులు నిర్మిస్తు న్న ఏవ్వరు పటించుకోని నిర్లక్ష్యనికి నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వనికి చెల్లించాల్సిన రుసుంలు చెల్లించకుండా వ్యావారులు కొంత మందికి చేతులు తడిపి నిబంధనాలకు విరుద్దంగా పెద్ద పెద్ద భవనాలు నిరిస్తున్న సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాజీవ్ రహదారి ప్రక్కనే రోజు జిల్లా మండల అధికారులు వచ్చిపోయే మార్గంలో అది గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎదురుగానే ఒ వ్యాపారి ప్రభుత్వ అనుమతులు లేకుండానే నాలుగు అంతస్తుల బిల్డింగ్ నిర్మించాడు. ప్రభుత్వనికి అనుమతి పేరుతో రావాల్సిన ఫీజులు రాకపోయిన అధికారులు, అప్పటి గ్రామ పంచాయమతీ పాలకవర్గం ఎవ్వరు కుడా పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టరీతిన వ్యవహరిస్తు బిల్డింగ్‌లు నిర్మిస్తున్నారని గ్రామస్తులు పేదలు ఎవరైన చినన రూం వేసుకుందామన్న అనుమతుల పేరుతో బెదిరిస్తు పనులను నిలిపివేసి ఇబ్బందుకు గురి చేస్తారని. అదే పెద్ద పెద్ద వ్యాపారులు అంతస్తుల మిద అంతస్తులు నిర్మించిన పాటించుకోరని గ్రామస్తులు అధికారుల పై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు రావాల్సిన వాటా రావడం వల్లనే వారు నోరు మెదపడంలేదని ప్రజలు ఘటుగా అరోపిస్తున్నారు. బిల్డింగ్ నిర్మాణంలో ప్రభుత్వ అనుమతులు తీసుకోకపోవడానికి ప్రధాన కారణం బల్ల కింద చేతులే అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా స్థాయి అధికారులు అ బిల్డింగ్ యాజమనుల పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



అనుమతి లేకుండా నాలుగు అంతస్తుల భవనం నిర్మించిన దృశ్యం

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్, ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంటి డిఐఈవో సూర్యప్రకాశ్ ఇంటర్ మొదటి సంవత్సరం అంగ్లం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించాలని అదేశించారు. ప్రధానంగా తాగునీరు, టాయిలెట్స్ ఇతరవసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్‌ఫోన్‌ల్లు, ఇతరత్ర వస్తువులు తీసుకెళ్లంకుండా పకడ్బంధీగా బాల బాలికలకు వేర్వేరుగా తనిఖీలు చేయాలన్నారు. బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ మార్గదర్శకాలు ప్రతిది పాటించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రతి సెంటర్‌ను సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వొకేషనల్, జనరల్ విద్యార్థులకు సంబంధించి ఓఎ ంఆర్ షీట్ అవకతవకలు జరగకుండా చెక్ చేయాలన్నారు. పరీక్ష గదిలో బోర్డుపైన హాజరు కానీ హాజరైన విద్యార్థుల సంఖ్య తప్పనిసరిగా రాయాలని అదేశించారు. సీసీ కెమెరాల టీవిని పరిశీలించారు. పరీక్ష కేంద్రాల చుట్టూ ఎలాంటి అవరోధాలు ఎదురుకకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

## రైస్‌మిల్లు వేలం పాట నిలుపుదల చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు

**శివ్వంపేట, మార్చి1 ప్రభాతవార్త:**
శివ్వంపేట మండలం రత్నాపూర్-కొత్తపేట గ్రామాల శివారులో గల లక్ష్మీనరసింహ రైస్‌మిల్లు వేలంపాటను నిలుపుదల చేయాలని రాష్ట్ర హైకోర్టు నుండి గురువారం సాయంత్రం మెదక్ జిల్లా రెవెన్యూ అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎఫ్‌సీఐకి చెల్లించాల్సిన బియ్యాన్ని అక్కడి రైస్‌మిల్లు యజమానికి నాలుగున్న కోట్లకు పైచిలుకు ప్రభుత్వానికి బాకీ ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు తెలుపుతున్నాయి. ఇదిలా ఉండగా అక్కడి రైస్‌మిల్లు యజమాని లింబాద్రిరావు 80 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించి మరిన్ని చెల్లింపులు త్వరలో చెల్లిస్తాననంటే హైకోర్టును ఆశ్రయించారు. రైస్‌మిల్లు యజమాని వాదనలు విన్న హైకోర్టు వేలంపాటను నిలుపుదల చేయాలంటూ స్టే ఆర్డర్‌ను జిల్లా రెవెన్యూ అధికారులకు అందజేయడం జరిగింది. అందుకు సంబంధించిన స్టే ఆర్డర్ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయంలో గురువారం సాయంత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై రైస్‌మిల్లు యజమాని లింబాద్రిరావును ప్రభాతవార్త వివరణ కోరగా ప్రభుత్వానికి బాకీ ఉన్న బకాయిలను కొంత మొత్తం చెల్లించానని మిగితా బకాయిలను అతి త్వరలో చెల్లిస్తానని, ఈ విషయంపైనే హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తీసుకొచ్చానని ఆయన సమాధానం ఇచ్చారు. అదేవిధంగా శివ్వంపేట తహశీల్దార్ శ్రీనివాస్‌చారిని శివ్వంపేట ప్రభాతవార్త విలేకరి వివరణ కోరగా సమాచారం ఇవ్వడానికి దాటవేశారు.

## ట్రిఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

### -అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

**అక్కన్నపేట, మార్చి1, ప్రభాతవార్త**
వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ హెచ్చరించారు. శుక్రవారం రోజున మండలంలోని జనగాం స్టేజీ వద్ద పోలీస్ సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు పెండింగ్‌లో ఉన్న చలాన్లను కట్టించడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతీ వాహన దారుడు ట్రాఫిక్ నిదంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రయాణం చేసే సమయంలో వాహనాలకు సంబంధించిన దృవపత్రాలు వద్ద ఉంచుకోవాలన్నారు.

## మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోదీయే


### -బిజెపి నాయకులు మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్



బిజెపి విజయ సంకల్ప యాత్ర ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మార్చి 1, ప్రభాతవార్త :**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మూడోసారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీని చేయాలని మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి తలపెట్టిన విజయ సంకల్ప యాత్ర ప్రచార రథానికి కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో ప్రారంభమైన ఈ యాత్ర భువనగిరి పార్లమెంటు పరిధిలో కొనసాగుతుందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. తాను ఎంపిగా పని చేసిన సమయంలో భువనగిరి పార్లమెంటు పరిధిలో రూ. 9 వేల కోట్ల 36 లక్షల నిధులు తెచ్చి అభివృద్ధి చేసినట్లు వివరించారు. బిఆర్ఎస్‌పై పోరాటం చేసింది ఒక్క బిజెపి మాత్రమేనని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. తిరిగి మూడో సారి మోడీ ప్రధానిగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాడి మోహన్‌రెడ్డి, అరుట్ల దేశమంతరెడ్డి, తోకల ఉమారాణి, దండ్యాల లక్ష్మారెడ్డి, భైరవభట్ల చక్రధారి, సురేష్‌గౌడ్, బొంగుని సురేష్ గౌడ్, బూర్గోజు నాగరాజు, కొయ్యడ మల్లేశం, గణబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నడ్డా సమక్షంలో బిజెపిలో చేరిన బిఆర్ఎస్ ఎంపి బిబి పాటిల్



బిజెపిలో చేరుతున్న బిఆర్ఎస్ ఎంపి బిబి పాటిల్

**జహీరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ శుక్రవారం భారతీయ జనతా పార్టీలో చేరిపోయారు. ఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సమక్షంలో బిఆర్ఎస్ ఎంపి బిబి పాటిల్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్‌కు రాజకీయ పార్టీల నాయకుల సూచన

**సంగారెడ్డి టౌన్, మార్చి 1, ప్రభాతవార్త:**
రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తమ వంతు సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శుక్రవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో హేతుబద్ధీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లొకేషన్ చేంజ్ చేసిన ఓటర్ల వివరాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలు, మరణించిన ఓటర్ల జాబితాను తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ వచ్చాక సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. చెక్‌పోస్టుల వద్ద పట్టుబడిన నగదు కొరకు జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ కమిటికి ఫిర్యాదు చేస్తామని, పట్టుబడిన నగదుకు సరియైన పత్రాలు చూపిస్తే నగదును అందుకోవచ్చని సూచించారు.

**-త్వరలోనే ప్రజా పాలన సేవా కేంద్రాలు...**
పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. త్వరలోనే మున్సిపాలిటీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి 5 గంటల వరకు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో ఒక అధికారి, ఆపరేటర్ ఉండాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు కల్పించాలన సూచించారు. జిల్లాలోని ఇంటర్‌మీడియట్ పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లోకి పోలీసులు అనుమతించిన తరువాతే అధికారులు, సిబ్బంది లోపలకి వెళ్లాలన్నారు.



రాజకీయ పార్టీల నాయకులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

# రైతులు విత్తనం ఎంచుకొనే సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్



రాంపల్లిలో పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్

**కొండపాక, మార్చి 1, ప్రభాతవార్త**
రైతులు యాసంగి వరి సాగు చేసేటప్పుడు పాటించాల్సిన పద్ధతులని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ రాంపల్లిలో శుక్రవారం రైతులకు వివరించారు. అంతకు ముందు గ్రామానికి చెందిన చుక్క స్వామి, లింగాల లక్ష్మారెడ్డి, నంగి బాలమల్లయ్య, చుక్క బీమయ్య అకారం గణేష్ వరి పొలాలను అయన సందర్శించి మాట్లాడారు విత్తనం ఎంచుకొనే సమయంలోనే చౌడును, సాల్ఫైడ్ దుష్ప్రభావం మోగి పురుగును తట్టుకునే పరిశోధన రకాలైన జెజిఎల్ 24423 ఎంచుకోవాలన్నారు. నారు దశలో కార్బాఫ్యూరన్ 3జి గుళికలు లేదా కార్తప్ హైడ్రోక్లోరిక్ 4జి గుళికలు చేయాలని సూచించారు. నాటు వేసే ముందు నారు కొనలను తుంచి నాటుకొవడం వలన మోగి పురుగు గుడ్ల సముదాయం నుండి రక్షణ లభిసుందన్నారు. పంట పొలాల్లో ఎకరానికి 8 లింగకర్షక బుట్టలు లేదా దీపపు ఎరాలను పెట్టడం ద్వారా మోగీ పురుగును నియంత్రించవచ్చన్నారు. పిలకలకు ప్రత్యేకంగా దంటు గుళికలు వాడాల్సిన అవసరం లేదన్నారు. యూరియాని ధపా ధపాలుగా వేసుకోవాలి, డిఎపిని దుక్కిలో వేసుకోవాలి 20;20;0;13 వాడకం తగ్గించాలని అధికంగా వాడడం వల్ల వేర్లు కుళ్లిపోయి చేను (సాల్ఫైడ్ ఇంజూరీతో) ఎర్రబడుతుందన్నారు. దానికి ప్రత్యమ్యయంగా 19;19;19 లేదా 13;0;;45 వాడాలని వివరించారు. సిద్దిపేట జిల్లాలో యూరియా కొరత లేదని తెలిపారు. అయన వెంట ఎఒ ప్రియా దర్శిని, ఎఈఒలు విష్ణు, మౌనిక పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఛలో మేడిగడ్డ చేపట్టడం సిగ్గుచేటు : డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

**గజ్వేల్, మార్చి 1 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ నేతలు ఛలో మేడిగడ్డ చేపట్టడం సిగ్గుచేటని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినీతి, దోపిడీతో నాసిరకంగా నిర్మించి ప్రాజెక్టు వైఫల్యానికి కారణమైన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఎన్నికల కోసం మేడిగడ్డ పర్యటన పేరిట కొత్త నాటకానికి తెరతీయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల చేతిలో చిత్తుగా ఓడినా బిఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదని, తప్పు ఒప్పుకొని వెంటనే ప్రజలకు, రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నేషనల్ డ్యాం సెక్యూరిటీ అధికారులు మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం సరిగా లేదని తేల్చారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుగుతోందని పేర్కొన్నారు. గత పదేళ్ళలో ఎన్నడూ లేని అవినీతి, అన్యాయం బిఆర్ఎస్ హయాంలో జరిగిందని, ఏమీ ఎరగనట్లు నటిస్తున్నారని, ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు చిత్తుగా ఓడించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న నరేందర్

## విద్యార్థి దశ నుంచే బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

**తెలంగాణ గ్రామీణ బ్యాంకు బార్వాద్ బ్రాంచ్ మేనేజర్ నరేందర్**

**కోట్‌పల్లి, మార్చి 01, ప్రభాతవార్త;** బ్యాంకు సేవలను విద్యార్థి దశ నుండే బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు బార్వాద్‌బ్రాంచ్ మేనేజర్ నరేందర్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతవారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అయన పాల్గొని అయన మాట్లాడారు. విద్యార్థి దశ నుండే బ్యాంకు లావాదేవీల పట్లపూర్తిగా అవగాహన కలిగి ఉండి ప్రజలు ప్రతి ఒక్కరు బ్యాంకులో ఖాతాను ప్రారంభించాలన్నారు. ప్రతి ఒక్కరు పొదుపును పాటించి దేశ ప్రగతికి వ్యక్తిగత జీవితాలకు దోహదపడేలా ఆర్థిక క్రమ శిక్షణను అలవర్చుకోవాల న్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే డబ్బులు పోగు చేయడం అలవాటు చేసుకున్నట్లు యితే భవిష్యత్తకు బంగారు బాట వేసుకున్నట్లేనని డబ్బులు తన దగ్గర ఉంటే తరిగిపోతాయని దేశా అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు చేకూరుతా యని విద్యార్థులు ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలని అయ నపేర్కొన్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఎచ్ వెంకట్‌రత్నం, సీనియర్ ఉపాధ్యాయులు వేణుగోపాల్, రాంచంద్రయ్య, అనిత, రాజశేఖర్, విజయ, బ్యాంకు సిబ్బంది వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

## వక్ఫ్ బోర్డు భూములను కాపాడండి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లీంలు

**ఆమనగల్లు, మార్చి01, ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతూ శుక్రవారం ముస్లీం సోదరులు అధికారులను కోరారు. జామా మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి మాసూమ్, గౌస్ మైనోద్దిన్, ఖాదర్‌ఖాద్రి నేతృత్వంలో ముస్లీం సోదరులు మున్సిపాలిటీ కమీషనర్ వసంత, ఎస్సై బాల్‌రాంనాయక్, తహశీల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని వక్ఫ్‌బోర్డు భూములను కొంతమంది కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, వీటిని అడ్డుకునేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఇబ్రహీంపట్నం సిఐగా సత్యనారాయణ

**ఇబ్రహీంపట్నం మార్చి 1, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం సిఐగా బి.సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సిఐ సైదిరెడ్డి బదిలీపై సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు పంపడంతో ఆ స్థానంలో సత్యనారాయణను నియమించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..శాంతి భద్రతలు విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘీక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాంతి భద్రల పరిరక్షణకు అందరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకు ఎస్ఐలు మారయ్య, మైబెల్లి, రామకృష్ణ, నాగరాజు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడికి సన్మానం



**చౌడపూర్ మార్చి1, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నియమితులైన గోవింద్ నాయక్‌ను చౌడపూర్ మండల అధ్యక్షుడు బందయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. బందయ్య మాట్లాడుతూ...అధ్యక్షుడిగా గోవింద నాయక్ సేవలు బిజెపి పార్టీకి అవసరమని ,జిల్లాలో పార్టీ బలోపేతానికి గోవింద నాయక్ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి పాల రాజశేఖర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్, యువ నాయకులు, శీను ,సింగర మౌని, సత్తయ్య, యాదగిరి, శీను, పాల్గొన్నారు.

## రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషిచేద్దాం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

**చేవెళ్ల, మార్చి 1 ప్రభాతవార్త :** స్వర్గీయ పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషిచేద్దామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో స్వర్గీయ పట్నం రాజేందర్‌రెడ్డి 36వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మంగలి బాల్‌రాజ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభా కర్, నాయకులు యాదగిరి, నరేందర్‌గౌడ్, రవీందర్, ఎంపిటిసి చారి, వెంకటేష్, ప్రసాద్, ఎల్లయ్య, డింఎం చందు, రాజు పాల్గొన్నారు.

### పశువులకు గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలి

**పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త:** పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలని మండల పశువైద్యాదికారి వెంకట్‌రాజుఅన్నారు. శుక్రవారం పశువైద్యశాఖ అధ్వర్యంలో పెద్దేముల్ మండల కేంద్రంలో ఆవులకు, గేదేలకు, ఎద్దులకు గాలి కుంటు వ్యాధి నిరోదక టీకాలువేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరాజు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తిసామర్థ్యం కుంటుపడుతుందని, పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతోందని అన్నారు. వ్యాది సోకిన ఆవు ల, గేదేల పాలు తాగిన దూడలుమరణించే అవకాశం ఉందని అన్నారు.

# నందిగామ నందనవనం..!

## పచ్చదనం పరిశుభ్రతలో పాఠశాల ఆదర్శం

**నందిగామ, మార్చి 1, ప్రభాతవార్త** విద్యార్థులకు చక్కటి బోధన ఆహ్లాదాన్ని ఆనందాన్ని కలిగించే ఈ పాఠశాల ఆవరణలో కనువిందు చేసే మొక్కలు నీడనిచ్చే చెట్లతో నిండిన సరస్వతి నిలయం ఎంతో మంది విద్యార్థులకు విద్యాసు గంధాలను అందిస్తూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచింది. నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు చెట్లతో నిండి నందనవనాన్ని తలపిస్తున్నాయి.



చెట్లతో నిండిఉన్న నందిగామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల

### విద్యార్థుల భాగస్వామ్యం

విద్యార్థులకు బోధనతోపాటు పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ అం శాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తున్నా రు. నీటి సంరక్షణ వ్యర్థ పదార్థాల వినియోగం, శక్తి సంరక్షణ జీవవై ద్యం మన సంస్కృతి వారసత్వ సంపద తదితర అంశాలపై అవగాహన పెంచడంలో హెడ్మాస్టర్ సుధాకర్ చారి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందులో నీటి దుర్వినియోగాన్ని అరికట్టడం చెత్తను సేకరించి దానితో కంపోస్ట్ తయారీ పరిసరాల పరిశు భ్రత వ్యక్తిగత పరిశుభ్రత వంటి విధానాలను ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం.

### పచ్చని చెట్లతో నిండి నందనవనం

చక్కటి ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పాటు కోసం పాఠశాల ఆవరణలో పండ్లు పూల మొక్కలతో నందనవనాన్ని తలసిస్తుంది. ఇంటి వాతావరణానికి పాఠశాల వాతావరణానికి భిన్నంగా ఉండటం తో పాఠశాలను వదిలిన ఇళ్లకు వెళ్లకుండా విద్యార్థులు అవరణలోనే గడపడానికి ఇష్టపడుతున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా విద్యార్థులను ప్రోత్సహించడం మొక్కల పెంపకంలో భాగస్వాముల ను చేయడం ద్వారా మొక్కల పెంపకంపై విద్యార్థుల్లో ఆసక్తి పెరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హరితహారంలో నాటిన మొక్కలు నేడు వక్షాలుగా మారి నీడను స్వచ్ఛమైన గాలిని ఇస్తున్నా యి. సకల జీవకోటికి ప్రాణదారం ఆయన మొక్కలు ఏపుగా పెరగ డంతో పాఠశాలకు వచ్చే విద్యార్థుల పేరెంట్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిరోజు విద్యార్థులు తరగతి గదులకు వెళ్లే ముందు సరస్వతి మాతను దర్శించుకుని వెళ్లడం రివాజుగా మారింది. పాఠశాల ప్రగతిలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ తాజా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి మాజీ విద్యాకమిటీ చైర్మన్ జాం గారి రాములు ప్రజాప్రతినిధులు గ్రామస్తుల సహకారం పాఠశాలను నందనవనంగా తీర్చిదిద్దడానికి దోహదపడిందని అనడంలో ఎంత మాత్రమూ అతిశయోక్తి లేదు.



హైస్కూల్‌ల్లో ఉన్న సరస్వతి విగ్రహం పూజల్లో తాజా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి తదితరులు





శిక్షణ కార్యక్రమంలో సూచనలు ఇస్తున్న వ్యవసాయ శాస్త్రవేతలు, పాల్గొన్న రైతులు, ప్రజలు

## సేంద్రియ వ్యవసాయంతో రైతులకు, ప్రజలకు మేలు

### వ్యవసాయ శాస్త్రవేత్తలు దివ్యజ్యోతి, రేష్మరాజ్

**మొయినాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** సేంద్రీయ వ్యవసాయంతో రైతులకు ప్రజలకు మేలు జరుగుతుందని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్శిటీ వ్యవసాయ శాస్త్రవేతలు దివ్యజ్యోతి రేష్మరాజ్‌లు తెలిపారు. శుక్రవారం మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి రాగమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నిద్దేశించి వారికి ప్రత్యేకంగా రాజేంద్రనగర్ నుంచి వచ్చినటువంటి వ్యవసాయ శాస్త్రవేత్తలు సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే లాభాలను రైతులకు వచ్చే నష్టాలు వాటిపై ప్రత్యేకశిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో రసాయన ఎరువులు మరియు పురుగుల మందులు వాడకం వలన ప్రజలు అనార్యోగ సమస్యల పాలవుతున్నారని కాబట్టి రైతులు రసాయన ఎరువులు మరియు పురుగుల మందులు వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించి జీవన ఎరువులు అజటి డాక్టర్ రైజోలియం పిఎస్బి మరియు జీవరసాయనాలు హైకోర్టు ధర్మ సుడోమెనాస్ ఫ్లోరిన్ సెట్ వర్మ కంపోస్ట్ లాంటి ఎరువులలను వాడి రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించాలని అదేవిధంగా భూమి ఆరోగ్యం ప్రజలు ఆరోగ్యం ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్క రైతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు సునీల్‌కుమార్ మరియు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్



పోలీసుల అదుపులో ఉన్న పేకాటరాయుళ్లు

**మొయినాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** పక్కా సమాచారంతో పోలీసులు మెరుపుదాడి చేయగా పేకాటరాయుళ్లు పట్టుబడ్డారు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామ రెవెన్యూలో శుక్రవారం నాడు ఖాళీ స్థలంలో ఐదుగురు కలిసి పేకాటాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెంటను అక్కడికి చేరుకోగా హిమైత్ నగర్ గ్రామానికి చెందినటువంటి ఐదుగురు వ్యక్తులు గ్రామ శివారులో ఓపెన్లో పేకాట ఆడుతున్న మహేందర్, నాగేష్, మల్లేష్, శ్యామ్ మరియు రాజు పట్టుబడ్డారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడ ఉన్నటువంటి ఆటగాళ్ల వద్ద కొంత నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కేసు మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బోడంపాటి సేవలు మరువలేనివి

### - బీఆర్ఎస్ సీనియరర్ నాయకుడు మురలీ యాదవ్

**కొందుర్గు, మార్చి 1, (ప్రభాతవార్త) :** తొలి మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు మాజీ సర్పంచి, మాజీ మండల ప్రాదేశిక సభ్యులు దివంగత బోడంపాటి మధుసూదన్‌రెడ్డి చేసిన సేవలు మండల ప్రజలు మర్చిపోలేరని బీఆర్ఎస్ నియోజకవర్గం యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్ కొనియాడారు. దివంగత మధుసూదన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మండల పరిధిలోని రాంచంద్రాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మండల వైస్ ఎంపీపీ రాజేషన్ పటేల్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్, మాజీ ఎంపీటీసీ బొడంపాటి విఠలమ్మ, రవీందర్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రం రాజా రామేశ్వర్‌రెడ్డి, రెడ్డి నర్సింలు, గుర్ల రాంచంద్రయ్య, గుర్ల గణేష్, బొగళ్ల పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**పెద్దేముల్, మార్చి 1, ప్రభాతవార్త:** సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని యంపీటిసి లొంక నీలా నర్సిములు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం గిర్మాపూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములుతో కలిసి ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా లొంకనీలా, లొంక నర్సిములు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ధ్యేయమనిఅన్నారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారేంటీలను తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.



పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

## పాఠశాలలో మాక్ పోలింగ్

**ఇబ్రహీంపట్నం మార్చి 1, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వాహణ, పోలింగ్, ఈవిఎంలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు మాక్ పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నామినేషన్లు దాఖలు, బ్యాలెట్ పేపర్ ద్వార, ఈవిఎంల ద్వార ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, గెలుపొందిన అభ్యర్థుల ధృవీకరణ ప్రతాలు జారీ చేసే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్ కార్యక్రమంలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇందిరా, హలీమ్, దత్తాత్రేయ, అశ్విని కార్యక్రమాన్ని పర్యావేక్షించారు.

## దేవాలయ భూములు కాపాడండి



దేవుని భూమి కాపాడాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆరుట్ల గ్రామస్తులు

**ఇబ్రహీంపట్నం మార్చి 1, ప్రభాతవార్త:** కలెక్టర్ సారూ దేవుని భూములు కాపాడండి అంటూ శుక్రవారం ఆరుట్ల గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని పాత సర్వే నెంబర్ 711/1, 711/2, కొత్త సర్వే నెంబర్ 1581, 1582 లోని 12.12 ఎకరాల విస్తీర్ణంగల దేవుని భూమి కొందరు అక్రమార్కులు కాజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవాదాయ ధర్యాదాయ శాఖ పరిదిలోని శ్రీ రామచంద్ర స్వామి పేరుమీది భూమి కొందరు అక్రమార్కులు అధికారులు ఆ ఆలయ పూజారులతో కుమ్మక్కై రామచంద్ర చారి పేరుమీద నకిలీ పత్రాలు సృష్టించి అమ్మకాలు జరిపారు. దీనిపై ఈ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు హైకోర్టును ఆశ్రయిం చినట్లు వివరించారు. కాగా దేవుని భూమి కాపాడాలంటూ ఆరుట్ల గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మంచాల మండల తహసీల్ధార్‌కు వినతీ పత్రం సమర్పించారు. దేవుని భూమిని కాజేసిన వారిపై వారికి సహకరించిన అధికారులుపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ మాజి సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజి ఉపసర్పంచ్ పాండాల జంగయ్య, ఎంపిటిసి చీరాల రమేష్ గ్రామస్తులున్నారు.

## గుండ్లపోచంపల్లి మున్సిపల్ బడ్జెట్ సమావేశం

**మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024=25 సంవత్సరానికి 20. కోట్ల ఆర్థిక బడ్జెట్‌ను కేటాయిస్తూ సభ్యులు తీర్మాణం చేసి ఆమోదించారు. అనంతరం కౌన్సిల్ సమావేశం నిర్వహించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో పురపాలక సంఘం ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, నీటి నిర్వహణ, కార్యాలయ నిర్వహణ, సానిటేషన్, విధ్యుత్ చార్జీలు, వీధి దీపాల రిపేర్లు తదితర పనులకు నిధుల ఖర్చు చేయుటకు సభ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, పెంటయ్య, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, హంసరాణి, కో ఆప్షన్ సభ్యులు జయశ్రీ, దేవేందర్, షహనా బేగం, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

## డీఎస్సీ ప్రకటించడం హర్షనీయం



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య

**చిన్నశంకరంపేట, మార్చి 1, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షనీయం అని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు. శుక్రవారం నాడు చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెగా డీఎస్సీకి నోటిఫికేషన్‌ను ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. నిరుద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ గురించి ఎదురుచూస్తున్న తరుణంలో ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడం సంతోషకరంగా ఉందన్నారు. 317జీవోలో అన్యాయానికి గురైన ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని ఆశీస్తున్నామన్నారు. వేసవి సెలవులు పూర్తి అయ్యే లోగా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారయణ, ఎస్టీ జిల్లా కన్వీనర్ శివరాజయ్య, సభ్యులు కిరణ్, విద్యాసాగర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట, మార్చి 1, ప్రభాతవార్త:**

మండల పరిధి భాగీర్తిపల్లికి చెందిన శ్యామల, యాదగిరిల కూతురు రేఖ వివాహం శుక్రవారం నాడు జరుగగా, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పుస్తెలు, మట్టెలను పంపగా దుర్గేష్, శ్రీశైలంలు కుటుంబ సభ్యులకు అందించారు.

### సివి రామన్ సేవలు అమోఘం : ప్రొఫెసర్ రామచంద్రయ్య

**కంది, మార్చి 1, ప్రభాతవార్త:**

శాస్త్రవేత్త సివి రామన్ భారత దేశానికి అందించిన సేవలు అమోఘనమని ప్రొఫెసర్ రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా జిల్లాలోని ఆయా విద్యా సంస్థలలో జాతీయ సైన్స్ దినోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని చేర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌పై వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ సైన్స్ సెమినార్ నిర్వహించాఉ. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ రామచంద్రయ్య హాజరై మాట్లాడారు. సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, సేవీవీ నాయకులు జాన్ పాల్, యం సోమ శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్ముల్‌నర్వలో లబర్ధి సంపార్క్ ప్రారంభం

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో లబర్ధి సంపార్క్ ఇంటి ఇంటి కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి ఆశోక్‌గౌడ్ ప్రారంభించారు. దేశంలో మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలు లబ్దిపొందిన ప్రజల ఇంటికి వెళ్లి వారిని పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కిసాన్ అలాగే రూరల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం చాలా బాగున్నాయని లబ్దిపొందిన వాళ్లు సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి మోడీకి మా ఓటు అని ప్రజలు చెప్తున్నారన్నారు. మోడీ పరిపాలన చాలా బాగుందని ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. దేశం కోసం మోడీ, మోడీ కోసం మనం ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రి మోడీ కావాలంటే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు నందిగామ మాజీ ఎంపీటీసీ దేపల్లి జ్యోతి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి రమేష్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధికార ప్రతినిధి కుమార్‌నాయక్, జిల్లా ఓబీసీ కార్యదర్శి మహేష్, కొత్తూర్ మండలం యువమోర్చా అధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు రంజిత్‌గుప్తా, యువనాయకులు ప్రశాంత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఆస్తి పన్ను అపరాధ రుసుంపై భారీ రాయితీ

**శంకర్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్ను అపరాధ రుసుంపై భారీ రాయితీని ప్రకటించినందున ఈ అవకాశాన్ని అవసరమైన అందరు సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆస్తిపన్ను చెల్లించాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించడం వల్ల అన్ని రంగాల్లో మున్సిపాలిటీని ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉన్నతాధికారులతో ఆ సమస్యలు గురించి వివరించి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలంతా పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీగా అనంతరెడ్డి

**శంకర్‌పల్లి, మార్చి 1 ప్రభాతవార్త:** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) జనరల్ సెక్రటరీగా శంకర్‌పల్లి మున్సిపల్‌కు చెందిన సీనియర్ నాయకులు శేరి అనంతరెడ్డి నియమితులయ్యారు. చేవెళ్ల నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి పామెన భీమ్‌భరత్ శుక్రవారం నాడు శేరి అనంతరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు వస్తాయని అన్నారు. పార్టీ కోసం కార్యకర్తలంతా నిస్వార్థంగా అహర్నిశలు కష్టపడి పని చేయాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి అండగా నిలవాలని అన్నారు. దేశంలోనే యంగ్ డైనమిక్ సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ఉన్నారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎజాస్‌లు మాట్లాడుతూ శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో అన్ని పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా వలసలు జరుగుతున్నాయని, ఇన్‌చార్జి భీమ్‌భరత్ సారధ్యంలో చేవేళ్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముం దుకు తీసుకెళదామని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేవేళ్ల కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానుకగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రాము, తాఫిక్, ప్రశాంత్, బల్వం త్‌రెడ్డి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ పోరాట యోధులకు నివాళ్ళు

**వికారాబాద్, మార్చి 01, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు ఉద్యమమే ఊపిరిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా తమ ప్రాణాలను త్యాగం చేసి అసు వులు భాసిన మాదిగ అమరవీరులకు వికారాబాద్ జిల్లా ఎమ్మా ర్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా కమిటీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు భాసిన అమరుల త్యాగాలు వృధా కావు అని, త్వరలోనే సాకారం అవుతాయన ఆశాభా వం వ్యక్తం చేశారు. అమరుల కుటుంబ సభ్యులకు మాదిగ జాతి మొత్తం తోడు ఉంటదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ మహిళా నాయకురాలు పుష్పరాణి, వికారాబాద్ మండల ఇన్చార్జి మల్లేష్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, లోక్ జనశక్తి పార్టీ వైస్ ప్రెసిడెంట్ మిద్దె రాములు, నాయకులు అన్వర్, అజీజ్, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

### 4 నుండి పరిష్కారాల కోసం సమావేశాలు

శామిర్‌పేట మార్చి1, ప్రభాతవార్త : ప్రముఖ ఆహార ప్రాసెసింగ్ మరియు ప్యాకేజింగ్ పరిష్కారాల కంపెనీ, డైరీ పరిశ్రమ సమావేశం యొక్క వజ్రోత్సవం ఎడిషన్‌లో వినూత్నమైన పరిష్కారాలను చూపించడానికి సిద్ధంగా ఉంది. ఇండియన్ డైరియింగ్ ఇన్నోవేషన్ మరియు ఎంట్రిప్రెన్యుర్ షిప్ ఇతివృత్తంలో మైలురాయి సమావేశం నగరంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మార్చి 4 నుండి 6వరకు జరుగనుందని వెల్లడించింది.

## దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వినతి



తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న ఆర్యవైశ్యులు

**కొమురవెల్లి, మార్చి 1, ప్రభాతవార్త :**
సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బక్రిచెప్యాలలో ఇటీవల జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కొమురవెల్లి మండల ఆర్యవైశ్యులు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి మరో సారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు తడక లింగమూర్తి, పట్టణ అధ్యక్షులు శంకర లింగం, మండల అధ్యక్షులు నగేష్, సభ్యులు కాపర్తి మల్లికార్జున్, ప్రసాద్, అంబటిపల్లి నాగరాజు, నాగమల్ల బిక్షపతి, జైన నరేష్, శ్రీనివాస్, రావికంటి సత్యనారాయణ, ఉప్పల చంద్రుడు, రవి, లక్ష్మీ, మల్లయ్య, మహేష్, మల్లేశం, అంజనేయులు, రమేష్, సాయి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో అమరవీరులకు ఘన నివాళులు



మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:**
ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా జాతి బిడ్డల భవిష్యత్తే ముఖ్యమని వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కొలిమి మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామన్నారు. వర్గీకరణ సాధించినప్పుడే అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బింగి పవన్ కళ్యాణ్, దాకాని యాదగిరి, పెర్క ప్రశాంత్, గాజుల తిరుపతి, గాజుల స్వామి, కుమార్, రామ్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కలెక్టరును కలిసిన టిఎన్‌జీఓ ఉద్యోగులు

**చేర్యాల, మార్చి 1, ప్రభాతవార్త**
ఇటీవల సిద్దిపేట జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన మిక్కిలినేని మను చౌదరిని టిఎన్‌జీఓ యూనియన్ ఉద్యోగులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అలాగే జిల్లాకు బదిలీపై వచ్చిన మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి సావిత్రిని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్ప, జిల్లా ఉపాధ్యాక్షురాలు కృష్ణవేణి, చేర్యాల ప్రాజెక్ట అధ్యక్షురాలు అరుణ, చేర్యాల ప్రాజెక్ట సలహాదారు శోభ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం



తీగుల్‌లో జీరో విద్యుత్ బిల్లు అందజేస్తున్న కప్పర భానుప్రకాష్‌రావు

**జగదేవ్‌పూర్, మార్చి 1 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా శుక్రవారం విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందజేయడం హర్షించదగ్గ విషయమని తీగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అమలుచేసి తీరుతుందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అతి త్వరలోనే అన్ని హామీలను నెరవేరుస్తుందని అన్నారు. అదేవిధంగా జగదేవ్‌పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏఈ వినియోగదారునికి జీరో బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎవరికైనా గృహజ్యోతి పథకం వర్తించనట్లయితే తిరిగి సవరించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది భూమల్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వంటి గది నిర్మాణానికి శంకుస్థాపన



వంట గది నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, మార్చి 1, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసేందుకు వంట గది లేదని విద్యార్థులు తెలియజేయగానే ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణ పాఠశాలలో వంట గది నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డిలు శుక్రవారం వంట గది నిర్మాణానికి స్థల పరిశీలన చేసి శంకుస్థాపన చేశారు. వంట గది నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, నాయకులు బండి వేణు, పట్టణ అధ్యక్షులు బండిపెల్లి రాజు, జెల్ల ప్రభాకర్, గుర్రాల బాల్ నర్సింహారెడ్డి, ఇస్కిళ్ల ఐలయ్య, బోనగం రాజేశం, ఐలేని మహేందర్‌రెడ్డి, మహేందర్, ఎలిగే సతీష్, గబిరే చంద్రం, సంగెం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన బిఎస్పీ నాయకులు

**నర్సాపూర్, మార్చి 1, ప్రభాతవార్త:**
నర్సాపూర్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన జానారెడ్డిని శనివారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో బిఎస్పీ నాయకులు, బిఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు కూతాడి నర్సింలు, నాయకులు శాంత కుమార్, సారా రవి గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

# పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**సిద్దిపేట రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజా శర్మ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 7 మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వెంటనే పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో మాట్లాడారని తెలిపారు. వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పందించి ఎస్ఎఫ్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో క్వింటాలుకు రూ.6760 చెల్లించడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన మంత్రి నాగేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు అధికారులు పాల్గొన్నారు.



సిద్దిపేట ఎఎంసిలో పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

# వినియోగదారులకు జీరో బిల్లులు అందజేత



వినియోగదారులకు జీరో బిల్ అందిస్తున్న అధికారులు

**అక్కన్నపేట, మే1, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వినియోగదారులకు శుక్రవారం జీరో బిల్ స్లిప్పులను అక్కన్నపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని గౌరవెల్లి గ్రామాలలో వినియోగదారులకు హుస్నాబాద్ డీఈఈ దుర్గా శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఈ బిల్ వర్తిస్తుందన్నారు. ఈ బిల్‌లో విద్యుత్ వినియోగానికి సంబందించిన రిపోర్టుతో పాటు కట్టవల్సిన బిల్లు సబ్సిడి బిల్లులో ఉంటుందన్నారు. ఈ పథకం 200ల యూనిట్లు కంటే తక్కువ వాడిన వారికి మాత్రమే వర్తిస్తుందని, 200ల యూనిట్లకు ఎక్కువ విద్యుత్ వినియోగించుకునే వారు యధావిధిగా బిల్లులు చెలించాలని, ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోని వారు ఉంటే ప్రజా పాలన దరఖాస్తు నంబర్‌తో పాటు రేషన్‌కార్డు, విద్యుత్ కనెక్షన్ నెంబర్ ఆధార్ కార్డు జిరాక్సులను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్‌రెడ్డి, లైన్‌మెన్‌ఎల్లయ్య, జూనియర్ లైన్‌మెన్‌లు కుమార్, రాజేందర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనలో చింతకింది ఇందిరమ్మకు ఏఎంసి చైర్మన్ పదవి వరించేనా?

**ములుగు, మార్చి 1 (ప్రభాతవార్త):**
నూతన ప్రభుత్వం కొలువుదీరింది... పార్టీ శ్రేణుల్లో నామినేటెడ్ పోస్టుల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదిరిచూపులు మొదలయ్యాయి... ఈ క్రమంలో ములుగు మండల పరిధిలో ఉన్న వంటిమామిడి కూరగాయల మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం కసరత్తులు మొదలుపెట్టింది. గత పది సంవత్సరాల నుండి జనరల్ రిజర్వ్‌గా ఉన్న మార్కెట్ అధ్యక్ష పదవి ఇప్పుడు ఎస్సీ మహిళ రిజర్వ్ కావడంతో నిన్న మొన్న ఎంతగానో ఆశపడ్డ నాయకులు అంతా నిరాశకు లోనయ్యారు. ఈ మార్కెట్ ములుగు, వర్గల్, మర్కుక్ మండలాలకు అనుసంధానంగా ఉంటుంది. మార్కెట్ ఏర్పడిన నాటి నుండి మార్కెట్ అధ్యక్ష పదవి స్థానికులకే దక్కింది. అదేవిధంగా ఈ దఫా కూడా స్థానికులకే అవకాశం ఇవ్వాలంటూ పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇందిరాగాంధీ పాలన నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిలో మండలకేంద్రం ములుగుకు చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ చింతకింది బాలమ్మ కుటుంబం ఒకటి. బాలమ్మ 2006 నుండి 2009 వరకు ములుగు గ్రామానికి సర్పంచ్‌గా ఎనలేని సేవలు అందించింది. దురదృష్టవశాత్తు ఆమె మరణించడంతో ఆ గ్రామానికి ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఆమె కోడలు చింతకింది ఇందిర ఎల్లం గెలిచి బాలమ్మ సేవలను కొనసాగించి గ్రామస్తులతో శభాష్ అనిపించుకుంది. చింతకింది ఇందిర ఎల్లం విద్యావంతురాలు కావడంతో ఆమె అయితేనే ఏఎంసి చైర్మన్ పదవికి బాగుంటుందని పార్టీ శ్రేణుల్లో చర్చలు మొదలయ్యాయి. అంతేకాకుండా వీరి కుటుంబం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేసిన ప్రతిసారి ఆయన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన విషయం నర్సారెడ్డికి తెలుసని, అదే వీరికి కలిసి రావచ్చని పార్టీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. అన్ని కలిసి వస్తే వంటిమామిడి ఏఎంసి చైర్మన్‌గా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చింతకింది ఇందిర ఎల్లంనే కాంగ్రెస్ ప్రభుత్వం నియమించవచ్చని ఆనోటా ఈనోటా అనుకుంటున్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు, రాజీవ్ రహదారి వెడల్పులకు నిధులు కేటాయించండి

### -నీటిపారులదల, రోడ్డు భవనాల శాఖల మంత్రులకు పొన్నం వినతి

**హుస్నాబాద్, మార్చి1, ప్రభాతవార్త**
గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పెండింగ్‌లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు ప్రాజెక్టు నుండి నీటిని పంపిణీ చేసేందుకు కాల్వల నిర్మాణం, కొత్తపల్లి నుండి గల రాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం రోజున రాష్ట్ర సచివాలయంలో నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రోడ్లు, భవనాలశాఖల మంత్రి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో వారి నిర్లక్ష్యం వల్ల హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, ఎన్నికల సమయంలో ఈ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా, మంత్రిగా తనపై బాద్యత ఉందన్నారు.



మంత్రులకు వినతి పత్రం అందిస్తున్న మంత్రి పొన్నం

# మోడి సభను విజయవంతం చేయండి



ప్రధాని సభా స్థలిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్

**పటాన్‌చెరు, మార్చి 1, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవంలో భాగంగా ఈ నెల 5వ తేదిన పటాన్‌చెరుకు రానున్న ప్రధాని మోడి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, డీఎస్పీ రూపేష్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, అంజిరెడ్డి మెదక్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జి లక్ష్మీ నరసయ్య, ఎల్లంకి కాలేజ్ సమీపంలో ఎస్ఆర్‌కన్వేన్షన్‌లో నిర్వహించే మోడి భహిరంగ సభకు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం శుక్రవారం రోజు సభా ప్రాంగణంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మిడియా సమావేశం నిర్వహించగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి సభకు జహిరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజవర్గం నుండి దాదాపుగా లక్షకు పైగా జనం హజరవుతారని ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదేలి రవీందర్, ఎడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూరి రాజశేఖర్‌రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గం కన్వీనర్ శ్రీనివాస్‌గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు వర్మ, పట్ట అధ్యక్షులు నరేష్, బిజెవైఎం అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల అవినీతి

### -కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్, మార్చి 1, ప్రభాతవార్త:**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆరోపించారు. శుక్రవారం నాడు ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కాలేశ్వరం, మేడిగడ్డ, ధరణీల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే కాకుండా, పేద ప్రజల భూముల్ని అన్యాయంగా లాక్కున్నారన్నారు. ప్రాజెక్టులకు కనీసం మరమ్మత్తులు కూడ చేయలేదని, అవినీతికి పాల్పడ్డ వెయ్యి కోట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం సొంతంగా విమానం కొనుగోలు చేసిందన్నారు. పథకాలు, అభివృద్ధి పేరుతో రైతులను విద్యావ్యవస్థలో వైద్య వ్యవస్థను మోసం చేసిందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ఒక్క రోజు కూడ మేడిగడ్డను సందర్శించని వారు అధికారం కోల్పోయిన తరువాత మేడి గడ్డను సందర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. కమిషన్ల కోరకు ప్రాజెక్టులను నాసీరకంగా నిర్మించారని ఆయన అన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవన్నారు.

## న్యాల్‌కల్‌లో వానరానికి శాస్త్రబద్దంగా అంత్యక్రియలు



న్యాల్‌కల్‌లో సాంప్రదాయ బద్దగా వానరానికి అంత్రియాలు నిర్వహిస్తున్న యువకులు

**న్యాల్‌కల్, మార్చి 1, ప్రభాతవార్త:**
ఆంజనేయుడికి ప్రతి రూపంగా భావించే వానరానికి (కొండెంగకు) మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో శాస్త్రబద్దంగా శుక్రవారం సాయంత్రం అంతక్రియలు నిర్వహించారు. న్యాల్‌కల్‌లో సాయంత్రం గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయం సమీపంలో వానరం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు వానరానికి ఆంజనేయస్వామి ఆలయ ముందు పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ శివారులో అంతక్రియలు నిర్వహించారు.

## గజ్వేల్, సికింద్రాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి



బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు విన్నవిస్తున్న దృశ్యం

**తొగుట, మార్చి 1, ప్రభాతవార్త :**
దుబ్బాక నియోజకవర్గంలోని తొగుట, దౌల్తాబాద్, చేగుంట, రాయపోల్, అక్బర్‌పేట-భూంపల్లి మండలాలలో గజ్వేల్, సికింద్రాబాద్‌కు బస్సు సౌకర్యం లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం హైదారాబాద్‌లోని సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో కూరగాయల మార్కెట్ బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి విన్నవించారు.

## అర్హులైన వారికి ఉచిత కరెంటు : ఏఈ సత్యం

**గజ్వేల్, మార్చి 1 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా మార్చి 1వ తేదీ నుండి గృహ విద్యుత్ వినియోగదారులకు గృహజ్యోతి పథకం అమలులోకి వచ్చిందని ప్రజ్ఞాపూర్ ఏఈ సత్యం తెలిపారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లో ఇంటింటికి వెళ్ళి ఉచిత విద్యుత్ బిల్లు స్లిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా గృహజ్యోతి పథకంలో అర్హులై ఉండి తమకు విద్యుత్ జీరో బిల్లు రాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ జహంగీర్, బిక్షపతి, మర్రి స్వామి తదితరులు ఉన్నారు.



ప్రజ్ఞాపూర్‌లో జీరో విద్యుత్ బిల్లు అందజేస్తున్న ఏఈ సత్యం

## బదిలీపై వెళ్తున్న నయాబ్ తహసీల్దార్‌కు ఘన సత్కారం



బదిలీపై వెళ్తున్న నయాబ్ తహశీల్దార్ రాజిరెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

**కోహెడ, మార్చి 1, ప్రభాతవార్త :**
కోహెడ తహశీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహశీల్దార్‌గా విధులు నిర్వహించి జిల్లా పౌరసరఫరాలశాఖ సిద్దిపేటకు బదిలీపై వెళ్లడంతో శుక్రవారం సిబ్బంది కరెడ్ల రాజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది అకుల రాములు, గడ్డం సురేందర్, హరీష్‌కుమార్, లక్ష్మీ, విద్యుత్‌లత, కోమల కృష్ణవేణి, సునీత, రమేష్, అంజనేయులు, రాజశేఖర్, హరీష్, బాల కృష్ణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనుల నిధులను రద్దు చేయడం సరికాదు

**బెజ్జంకి, మార్చి 1, ప్రభాతవార్త :**
అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులను రద్దు చేయడం సరికాదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో మాజీ ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విడుదల చేసిన రూ.25 కోట్లతో మండలంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతుండగా రూ. 5 కోట్ల 31 లక్షల నిధులను రద్దు చేయడం సరికాదన్నారు. ఇది ముమ్మాటికి కక్షసాధింపు చర్యేనని తెలిపారు. రద్దు చేసిన నిధులను తిరిగి వెంటనే మంజూరు చేయాలన్నారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**చేర్యాల, మార్చి 1, ప్రభాతవార్త**
గత 30 సంవత్సరాలుగా ఆటుపోట్లను ఎదుర్కొని ఎక్కడ అన్యాయం జరితే అక్కడ ముందుడి న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ టీఎస్ పార్టీ పోరాడుతుందని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని అంగడి బజార్‌లో ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా ఇరుముడి గ్రామంలో 15 మందితో వ్యవస్థాపించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మార్చ్ 1న అమరవీరుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఈ కార్యక్రమంలో నాయకులు కర్రోల్ల ఎలీషా, భూమిగారి దామోదర్, చుంచు యాదగిరి, ఎర్రోళ్ళ రమేష్, పంగ సిద్దులు, సుంచు నర్సింలు, భూమిగారి బిక్షపతి, పాకాల అనిల్, భూమిగారి విష్ణు, చుంచు తిరుపతి, భూమిగారి విజయ్, పోతుగంటి సాయి పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం రేవంత్‌రెడ్డి

### -గజ్వేల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి



విద్యుత్ వినియోగదారునికి జీరో బిల్లును అందజేస్తున్న నిమ్మ రంగారెడ్డి

**వర్గల్, మార్చి 1 (ప్రభాతవార్త):**
అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటున్నట్లు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. నెంటూర్ గ్రామంలో గృహజ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కింద విద్యుత్ వినియోగదారులకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జీరో బిల్లును అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యోగ నియామకాలు, పంట పెట్టుబడి సహాయం తదితర వాటిని అమలు చేయగా, నేటి నుంచి గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసినట్లు చెప్పారు. అలాగే త్వరలోనే పంట రుణమాఫీ పథకం సైతం అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ కాంగ్రెస్ సర్కార్ పేదల సంక్షేమానికి వివిధ పథకాలకు రూపకల్పన చేసి అమలుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, విద్యుత్ లైన్‌మెన్ సతీష్, మహబూబ్, అశోక్ పాల్గొన్నారు.

## జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాడానికి ఉద్యోగులు కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎన్జీవోస్



జిల్లా కలెక్టర్ మిక్కిలేని మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందిస్తున్న టిఎన్జీవోస్

**సిద్దిపేట రూరల్, మార్చి 1, ప్రభాతవార్త :**
జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులు అందరూ కలిసి పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించినట్లు జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. భవిష్యత్‌లో జిల్లాను అన్ని రంగాలలో ముందుంచడానికి కష్టపడి పని చేయాలని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఎంతైనా ఉందని తెలిపినట్లు తెలిపారు. జిల్లాను అదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాడానికి ఉద్యోగులు నిరంతరం పని చేయాలని కోరినట్లు వివరించారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్ నాయకులు సురేందర్‌రెడ్డి, వినయ సుకుమారి, సుజాత, పోతుల సత్యనారాయణ, నగేష్, నరేష్, శ్రీధర్, సాయి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

